# జగన్నాథాష్టకమ్

కదాచిత్ కాళిందీ తటవిపిన సంగీత కవరో
ముదా గోపీనారీ వదన కమలాస్వాద మధుపః ।
రమా శంభుబ్రహ్మాఽమరపతిగణేశార్చిత పదో
జగన్నాధస్వామీ నయన పథగామీ భవతు మే ॥ 1

*జగన్నాధస్వామి ఒక్కొక్కసారి యమునాతీర వనాలలో మధురగానము చేస్తూ ఆనందంతో గోపికాముఖాలను, తుమ్మెదపద్మాలను చుంబిచు నట్లు చుంబించుచు, వినోదించుచుండును. లక్ష్మి, శివుడు, బ్రహ్మ, ఇంద్రుడు, గణపతి మున్నగు దేవతలంతా జగన్నాధస్వామి పాదముల నర్చించుచుందురు. అట్టి జగన్నాధస్వామి నా కన్నులకు కనుపడుగాక.*

భుజేసవ్యే వేణుం శిరసి శిఖిపింఛం కటితటే
దుకూలం నేత్రాఽంతే సహచర కటాక్షం విదధతే ।
సదా శ్రీ మద్బృందావన వసతిలీలా పరిచయో
జగన్నాధస్వామీ నయన పథగామీ భవతు మే ॥ 2

*ఎడమచేత్తో పిల్లనగ్రోవిని, తలపై పించమును, మొలపై పట్టుబట్టను, కడ కన్నులలో సహచరులపై కటాక్షమును ధరించి. ప్రతిరోజూ మనోహరమై న బృందావనంలో విహారలీలలు చేసే ఆ జగన్నాధస్వామి నా కనులకు కనుపడుగాక.*

మహాంభోధేస్తీరే కనక రుచిరే నీలశిఖరే
వసన్ ప్రాసాదాంత స్సహజ బలభద్రేణ బలినా ।
సుభద్రా మధ్యస్థ స్సకల సురసేవావసరదో
జగన్నాధస్వామీ నయన పథగామీ భవతు మే ॥ 3

*నల్లని శిఖరముగలిగి బంగారు కాంతితో మెరుస్తూ సముద్రతీరమున దివ్యభవనమున తోబుట్టువులైన సుభద్రా బలరాముల మధ్యనుండి సకలదేవతలకు సేవించుకునే అవకాశాన్నిస్తూ వెలసియున్న ఆ జగన్నాథ స్వామి నా కనులకు అగుపడు గాక.*

కృపాపారావార స్సజల జలదశ్రేణి రుచిరో
రమావాణీ సోమస్ఫురదమల పద్మోద్భవముఖైః ।
సురేంద్రారారాధ్యై శ్శృతిగణ శిఖాగీత చరతో
జగన్నాథస్వామీ నయన పథగామీ భవతు మే ॥ 4

*దయాసముద్రుడు, నీటితో నిండిన మబ్బులవలే మెరయువాడు, లక్ష్మి, సరస్వతి, చంద్ర, సూర్యాగ్నులు బ్రహ్మమున్నగు దేవతా శ్రేష్ఠులచేత పూజింపబడువాడు, సర్వవేదములకు పైనుండు ఉపనిషత్తులచే వర్ణింపబడిన చరిత్రగలవాడు. అట్టి జగన్నాథస్వామి నా కనులకు అగుపడు గాక.*

రథారూఢోగచ్ఛన్ పథమిళిత భూదేవ పటలై
స్తుస్తి ప్రాదుర్భావం ప్రతిపద ముపాకర్ణ్య సదయః ।
దయాసింధు ర్బంధు స్సకల జగతాం సింధుసుతయా
జగన్నాథస్వామీ నయన పథగామీ భవతు మే ॥ 5

*దయాసింధువూ, సకలలోక బంధువూ అయిన ఆ స్వామి లక్ష్మీదేవితో కూడి రథమునెక్కి వెళ్ళుచుండగా దారిలో అనేక బ్రాహ్మణులు అనేక రీతుల కొనియాడగా అతి శ్రద్ధతో ఆ స్తోత్రముల ప్రతిపదమునువిని వారి యందు ఎంతోదయచూపునట్టి జగన్నాథస్వామి నాకు అగుపడుగాక.*

పరబ్రహ్మాపీడః కువలయదళోత్ఫుల్లనయనో
నివాసీ నీలాద్రీ నిహిత చరణోఽనంత శిరసి ।
రసానందో రాధాసరసవపు రాలింగన సుఖో
జగన్నాథస్వామీ నయన పథగామీ భవతు మే ॥ 6

*కలవరేకువలే వికసించిన కన్నులుకలవాడు, నీలాద్రివాసి, అనంతుడు, సర్పరాజు శిరమున కాలూనినవాడు, రసానంద స్వరూపుడు, రాధా శరీ రాలింగన సుఖమునందియున్నవాడు. అట్టి జగన్నాథస్వామి నా కన్నుల కగుపడుగాక.*

నవై ప్రార్థ్యం రాజ్యం నచకనకతాం భోగవిభవాం
నయాచేఽహం రమ్యాం నిఖిలజనకామ్యాం వరవధూం ।
సదాకాలేకాలే ప్రమథపతినా గీతచరితో
జగన్నాథస్వామీ నయన పథగామీ భవతు మే ॥ 7

*నాకు రాజ్యంవద్దు, బంగారంవద్దు. వైభవంవద్దు, అందరూ కోరుకునే అందమైన స్త్రీకూడా వద్దు. సదా మహేశ్వరుడు పొగిడే దివ్య చరిత్రగల ఆ జగన్నాథస్వామి కన్నుల కగుపడుటయే నాకు కావలసినది.*

హరత్వం సంసారం ద్రుతతర మసారం సురపతే!
హరత్వం పాపానాం వితతమపరాం యాదవపతే!
అహోదీనానాథం నిహితమచలం నిశ్చితపదం
జగన్నాథస్వామీ నయన పథగామీ భవతు మే ॥ 8

*ఓ దేవాధిదేవా! అపారమైన నా యీ సంసారమును హరింపుము స్వామీ! ఈ సంసారమునకు కారణమైన నా పాపములను చెదరగొట్టుము. అయ్యో దీనుడనై దిక్కులేక కొండవలె బండనై యున్న నన్ను సర్వదా రక్షించుటకై ఆ జగన్నాథస్వామి నా కన్నులకగుపడుగాక.*

ఇతి శ్రీ శంకరాచార్య విరచిత జగాన్నాథాష్టకము సమాప్తము.